REG No M 2185 REG No N 45

The First Telgu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions.

# గోలకొండపత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును.

హైదరాబాదు—దక్కను

GOLKONDA PATRIKA.

HYDERABAD Dn.

సంపుటము ౫ | ప్రమోదూతనామసంవత్సర ఆషాఢ శు॥ ౧౦ శనివారము 5—7—30 | సంచిక ౧౭

# పండిత మాలవ్యాగారి సింహగర్జనము

## ఖద్దరు ప్రచారకులకు సూచన

### ఖద్దరు ప్రయోజనము

ఖద్దరు యొక్క ముఖ్య ప్రయోజనము భారత దేశపు ఆర్థిక స్థితిని యభివృద్ధి చేయుటయే యిత్యాది స్వరాజ్యము నకు సహాయకారి. దీని వలన అన్నములేక మలమల మాడు చున్న నిరుద్యోగుల సమస్య పరిష్కరించును. మానవజాతి బట్టయును, బట్టయును లేనిది జీవింపలేదు. ఈ ఖద్దరుద్యమము పై రెంటి యావశ్యకమును పూర్తి చేయును.

### భారతదేశపు దారిద్ర్యము

ఈ క్రిందివి యుద్ధమునకు పూర్వమే నిర్ణయింపఁబడిన సంఖ్యలు.

ప్రతిదినము ప్రతిదాని యొక్క యాదాయము రు అ పై

| | |
|---|---|
| అమెరికా సంయుక్త రాష్ట్రములో | ౫ ౦ ౦ |
| ఆస్ట్రేలియాలో | ౨ ౦ ౦ |
| ఇంగ్లాండు దేశములో | ౨ ౧ ౮ |
| జపానులో | ౧ ౧౦ [illegible] |
| భారత దేశములో | ౦ ౧ ౭ |

### భారత దేశీయుల ఉద్యోగములు

| | | |
|---|---|---|
| పరిశ్రమలు | నూటికి | ౧ రు |
| ఉద్యోగములు | నూటికి | ౨ రు |
| ఎగుమతి దిగుమతులు | నూటికి | ౨ రు |
| వ్యాపారము | నూటికి | ౬ రు |
| వ్యవసాయము | నూటికి | ౭౧ రు |

### జనసంఖ్య

| | |
|---|---|
| పట్టణములోని జనులు | 3 కోట్ల ౨౮ లక్షలు |
| పల్లెలలోని జనులు | ౨౫ కోట్ల ౬౮ లక్షలు |

### పట్టణములు పల్లెలు

| | |
|---|---|
| పట్టణముల సంఖ్య | ౨౩౦౦ |
| పల్లెల సంఖ్య | ౭౦౦,౦౦౦ |

పైసంఖ్యలవలన భారతదేశ సమస్య పల్లెటూరి ప్రజల సమస్యయైయున్నది.

### నిరుద్యోగము

వ్యవసాయకులు సాధారణముగా సంవత్సరములో ౪ నెలలన్న కొన్ని ప్రాంతములలో ౬ నెలల వరకు పనిలేక యుందురు.

### ఖద్దరా? లేక స్వదేశ మిల్లుబట్టయా?

పైసంఖ్యలను గమనించిన ముఖ్యముగ మూడు విషయములు గమనింపఁదగినవై యున్నవి.

౧ భారతదేశము అమిత దారిద్ర్యమందున్నారు.

౨ అధికసంఖ్యాకులు గ్రామనివాసులేకాక వ్యవసాయకులుగా నున్నారు.

౩ వ్యవసాయకులకు సంవత్సరములో సగముకాలము పనిలేక నష్టపడుచున్నారు. కనుక భారత దేశపు ఆర్థికస్థితి నివృద్ధి చేయవలయునని మరియు అస్లా[illegible]లోని జనులకు జీవనోపాధి కలిగింప వలయునన్న పల్లెటూరి నివాసులకు తమయిండ్లలోనే పని కల్పింపవలయును. ఇందువలననే భారత దేశమును రక్షించునది ఖద్దరే కాని మిల్లుబట్ట కాదని చాలబడినది, మిల్లులలో పనిచేయుటకు జనులు తమ గ్రామములను గృహములను విడిచి పట్టణములకు వెళ్ళవలసి యుండును. ఇత్యాదివ్యవసాయకులకో [illegible] కానేరదు. వీరలకు సహాయము తన యిండ్లలోనే కల్పింప వలసి యున్నది. ఈ [illegible] ఖద్దరు సిద్ధము చేయుట తప్ప మరేమియు కాదు.

రెండవ కారణము ఖద్దరు ఉత్పత్తి బహు శీఘ్రముగ విశేషముగా కొలది ధనముతో చేయవచ్చును. కాని మిల్లులను స్థాపించుకట్లు వీలులేదు మూడు మిక్కిలి మిల్లులకు పరదేశపుసామ్ము కనుక పరదేశీయులకు లోబడి యుండవలయును, ఇంకొక విషయము ౨౦,౧౦౦ [illegible] వస్త్రముల మిల్లును స్థాపించుటకు సుమారు ౧౫,౬౦,౦౦౦ రూపాయలు కావలయును. ఇదే మొత్తమును రాట్నములపై వ్యయపఱచిన, ౫ ౬౦,౦౦౦ రాట్నములను నడపించవచ్చును, మిల్లొకదినమునకు గంటకు ౬౦౦ పందల గజముల చొప్పున ౧౦ గంటలు పనిచేసిన రాట్నములపై గంటకు ౨౫౦ గజముల చొప్పున నాలుగు గంటలే పని చేసిన మిల్లుకన్న ఆరేడు రెట్లధికముగ దారమును తీయవచ్చును రాట్నములచేత ప్రతి మనుష్యునకు రెండు రూపాయల ఆదాయము [illegible] కాని సాధారణముగ గ్రామములలో ఒక మనుష్యుని ఆదాయము రూపాయి లేక ౧౨ అణాలు మాత్రమే అయి యుండును.

### కొన్ని చరిత్రాంశములు

క్రీస్తునకు పూర్వము ౫ ౩౦౦ సంవత్సరము అనగా ౨౫౦౦ సంవత్సరములనుండి భారతదేశము తన ఖద్దరు ఎగుమతి వ్యాపారమును ప్రధానముగ జరుపుచుండెను. మఱి యింతకు పూర్వముకూడ వ్యాపారము జరిపి నట్లాధారములు కలవు క్రీ॥ శ॥ ౧౭౦౦ సంవత్సరముల వఱకే దేశము స్వతంత్రము పొందెను, ప్రపంచమందెల్ల పేరు గాంచిన బట్టయు ఖద్దరు సిద్ధము చేయుచుండెను. పరదేశపుబట్టలవసర మేయుండెను. ఇవియుగాక [illegible] విలువగల వస్త్రములను యూరోపు దేశమున కెగుమతి చేయుచుండెను. ఇట్టి భారతీయుల గొప్పతనమును హైన [illegible] బుఖాది మిల్లుల పోటీ చేతనే నాశనము కాలేదు ప్రభుత్వమువారు అనేకములగు అక్రమ పద్ధతులచే నిక్కడి యొక్క [illegible] సరకుపై యొక్క సుంకములు ఎక్కువచేసి తమ [illegible], సరకును బలవంతముగ భారతీయులు కొనునట్లు చేసిరి.

ప్రప్రథమున భారత దేశమునుండి యింగ్లాండునకు క్రీ॥ శ॥ ౧౬౩౧ వ సంవత్సర [illegible] ఖద్దరు వస్త్రములు ఎగుమతి చేయబడెను. కొలది కాలమునకు [illegible] ఇంగ్లీషు వ్యాపారములందరు వెనుకవెట్టుకొనసాగిరి. ఇంగ్లాండు స్వతంత్ర రాజ్యము కనుక ప్రస్తుతము [illegible] ప్రభుత్వమువారు భారతదేశమున వస్త్ర వ్యాపారమును [illegible] ఆపేసిరి. వారి శ్రద్ధవంటిది స్వదేశ వస్త్రములు [illegible] కొరకే వినియోగించు చుండిరి.

క్రీ॥ శ॥ ౧౬౭౭ [illegible] ఇంగ్లాండులో ప్రతి శవమునకు ఇంగ్లీషు [illegible] చేయబడిన ఉన్ని వస్త్రములను కప్పనియెడల [illegible] జుల్మానా చేయబడునని శాసింపబడెను [illegible] ౧౭౦౦ వ సంవత్సరమున ఇంకొక చట్టము [illegible] ప్రెజెంట్లకు బట్టలను, వాడకూడదని యుక్తి [illegible] ౨౦౦ పౌనులు అనగా ౩౦౦౦ ల రూపాయల [illegible] వేయబడుననియు శాసింపబడెను. ఇదే విధముగ [illegible] చట్టములు సిద్ధమగు చుండెను: ఇంగ్లాండు [illegible] వీరి విపరీత పద్ధతులు మఱి మన దేశమున అవలం[illegible] పద్ధతులన్నియు కలపి మన వ్యాపారము [illegible] చేసి మనలో దానిసలమగ మార్చివేసె [illegible] మనుగడచే మన స్వాతంత్ర్యము అస్తమించె [illegible] మార్గ వ్యాప్తినలన నే మరల మనము స్వతంత్ర [illegible] మనము ౧ దేశమంతటను ఖద్దరు [illegible] చేయవలయును, (౨) పరదేశపు [illegible] జనులకు బోధింపవలయును, (౩) [illegible] జనులు సరుకును విమర్శన బుద్ధిని [illegible] పనులను [illegible] చెట్ట వలయునని వారలకు తెలపవ [illegible] పరదేశపు [illegible] మును బహిష్కరించితోడ [illegible] ప్రస్తుతము తయారు చేయబడు ఖద్దరు [illegible] కవచ్చును. కేవిక కొంత కాలము కావలయును. అ[illegible] మందుదరలు పాత గుడ్డలనే చినిగినవరకే అంటుక [illegible], బొమ్మకికము పెట్టు కొని పనిపోవునంత వస్త్రములు తీసుకొనవలెను [illegible] పునరుపయోగింపవలయును.

(హిందూ మాంగుదండెయా పత్రిక)

## విలేఖకులు కావలెను.

ప్రతి తాలూకా నుండియు మా పత్రికకు వార్తలు పంపుటకై విలేఖకులు కావలయును. అభిలాష కలవారు మాకుతమ విలాసము తెలుపగలరు.

సంపాదకుడు

గోలకొండ పత్రిక

హైద్రాబాదు దక్కన్

# హిందూ దేశ వార్తలు

## మదన మోహనుని సింహాగర్జనము

నేను కాంగ్రెసు సంఘ సభ్యుడనే

సాధ్యమైనంత కార్యము నిర్వహింతును

కాశీశ్వరుడని పేరుగాంచిన అఖిలభారతీయ మహాసభా ధ్యక్షులగు పండిత మోతీలాలుగారి నిర్బంధవార్త వినగానే తెనాలిను హిందూవిశ్వవిద్యాలయ నిర్మాతలగు పండిత మదన మోహన మాలవ్యాగారు సర్దారు వల్లభాయి పటేలుగారికి సందేశమంపిరి:—

ప్రభుత్వమువారు కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘమును అక్రమమైనదని నిర్ణయించుటచే ప్రభుత్వ నిర్బంధ విధానము తేటతెల్లమగుచున్నది. నేను చేయునది యేను ఆ సంఘమునకు సభ్యుడనగానుండి తత్సంబంధ కార్యముల జేయుచుంటిని.

## నేటి వరకు నిర్బంధింప బడిన భారత యోధుల సంఖ్య

| | |
|---|---|
| పారసీలు | ౬౦ |
| స్త్రీలు | ౧౧౬ |
| మహమ్మదీయులు | ౬౮౭ |
| హిందువులు యితరులు | ౬౫౨౩ |
| | ౭౮౭౦ |

### సర్దారు వల్లభాయి అహ్మదాబాదులో ఉపన్యసించుట

#### హరతాలు జర్గుట

కాంగ్రెసు అధ్యక్షుని కార్యదర్శిని అజాదుగారిని అరెస్టు చేసినందున అహమదాబాదులో గొప్ప బహిరంగసభ జరిగినది. అందులో సర్దారు వల్లభాయి పటేలుగారు ఇట్లు ఉపన్యసించిరి.

"దొరతనమువారు రౌండుటేబిలుసభ జరుపుటకొరకు సమాధానమునుగూర్చి ఆలోచించుచున్నారని దేశీయులకు తోచిన కల్పనలేకని భ్రమ కెలుగుచేయుచున్నారు. ఇపుడు దొరతనమువారు పండిత మోతీలాలుగారిని అరెస్టుచేయుటచే అట్టివారి కందరికిని భ్రమనివారణమును కలిగించిరి. సమాధానము ను కలిగించుటకు దొరతనమువారు పంపినట్లు తెలియుచున్నది యేమన మువారి విపరీతమేమో మరికొన్ని అల్పసౌకర్యము లను వేడుకొను చుండవలెను బ్రిటిషువారు స్వార్థకోరతను మనకు నేరము వలెనని మనము కోరుచున్నాము. దానిని వారు చులకనగా నొసగజాలరు మన మింకను పాల్గొనరాదు. ప్రభుత్వము వెంటనే పంపి మన సమరము 5, 6 నెలలలో ముగియునది కాదు. ఏర్పడువారు 300 సంవత్సరముల పాటు పోరు సలి పియుండిరి బ్రిటిషు దేశమున చిన్న రాజకీయ పక్షము లుండి యుండిపిమ్మట గాని భారతదేశమును గూర్చి మాత్రము అన్ని పక్షములవారును ఒక్క త్రాటిమీదనే మెలగెదరు. ఈసమయ మైనను నివేదికయే ప్రబలనిదర్శనము. మనకర్తవ్యము తోలగించుట మాత్రము చాలదు నాయకుల నందరిని అరెస్టుచేసినచో ప్రజలు సులభముగా శాంతిని పొందెదరని బ్రిటిషు ఉన్నారు. ప్రజలు నమ్ముచున్నారు ప్రజలు పూర్తిగా సహాయపూర్వకముగా ప్రాణములు అర్పించుచున్నట్లు విజయమును బ్రిటిషువారు సరిగ గ్రహించ గలుగుటకు ఇప్పుడు రౌండు టేబిలుసభ పెట్టుట పెట్టిననూ దొరతనమువారు ఆగ్రహించరు. కాంగ్రెసు నంచి చేయవలెనని బ్రిటిషు దొరతనము నకు ఈనొసంగించుచున్నారు దొరతనమువారి అయుధము అన్నియును యింకను తుద ముట్టలేదు వారిబలము పాదుల నష్టము పట్టిపోయి పిమ్మట నేవారు మనతో కరస్పర్శను గావింపరు."

#### బొంబాయిలో పికెటరుల అరెస్టు

బొంబాయినగరము బహిష్కారవారము అత్యంత జయప్రదముగా జరుగుచున్నది. విద్యార్థులగువారు పెక్కు బహిష్కారవారమున పాల్గొనుటయేగాక విదేశవస్త్రములకొనుటలయొద్ద విక్రయనిరోధము గావించుచున్నారు. దీనివలన ౪౫ మంది అరెస్టుచేయబడిరి.

#### బొంబాయి శాసనసభ

పూనానగరములో జరుగుచున్న బొంబాయి శాసనసభలో మహాత్ముని విడుదల చేయవలెనను తీర్మానము డాక్టరు సాఠేమహాశయుగారిచే ప్రతిపాదింపబడును.

#### బొంబాయి వైద్యాలయము

సుప్రసిద్ధులగు సర్ జెమ్సు జీజీభాయిగారు బొంబాయి కాంగ్రెసు వైద్యాలయమునకు పదివేల రూపాయల విరాళ మొసగి ప్రజలచే ప్రశంసలు పొందిరి.

#### లాహోరు

ప్రభుత్వము మార్చి ఆంధ్ర స్త్రీయ సభయని ఆశ్రయించబడిన అఖిలభారత సాయుడు భారతసంఘము యొక్క సభ కార్యదర్శి నిర్బంధింపబడి కొమ్మిది మాసము కఠినశిక్ష విధించబడిరి.



రాజప్రతినిధి ఇర్విన్‌గారు

మరొక అర్డినెంసును ప్రకటించిరి.

#### డిల్లీకాంగ్రెసు కార్యాలయము

##### పోలీసువారి చేసోదాచేయ బడెను.

డిల్లీ పట్టణమందలి కాంగ్రెసు కార్యాలయమును పోలీసువారు ఇటీవలనే సోదాచేసి కొన్నికర పత్రముల తీసికొని పోయిరి, ఎవరిని అరెస్టుచేయలేదు.

#### అజాదుగారి నిర్బంధము

అఖిలభారత కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘసభ్యులగు మౌలానా అబ్దుల్‌కలాము అజాదుగారు కలకత్తాలో అరెస్టుచేయ బడిరేగాని పాట్నాలో అరెస్టు కాలేదని నేటి వార్తలు తెలుపుచున్నవి.

#### రాజప్రతినిధి

##### జయకరుగారుదర్శించుట

రాజప్రతినిధియగు ఇర్విన్ ప్రభువుగారిని శ్రీజయకరుగారు దర్శించి ప్రస్తుత భారతదేశ స్థితిగతులను తెలిపిరి. సర్ తేజ బహదూరు సప్రూగారును వైస్రాయిగారిని కలిసికొందురని తెలియుచున్నది.

#### గుజరాతు కాలేజి పికెటింగు

గుజరాతు కాలేజి పికెటింగునుగురించి కొన్నిపత్రికల యందు అసత్యవాక్యములు ప్రకటింపబడెను. అవి నిరాధారవార్తలు. అసలు విషయమేమన వల్లభాయి పటేలుగారిని ఆ చ్ఛటి మేజిస్ట్రేటుగారు తమయొద్దకు పిలిపించి రాజీ సమర్పు కొనవలెను. ఏలన కొన్ని పత్రికలు ఇట్టివిషయములు ప్రాయుటవలన తమకు ప్రాముఖ్యత కలుగునని యెంచెనుకొని అట్టి దెన్నటికిని కానేరదు. (బా డై ఇ. లీ)

#### రామకృష్ణ దేగారికిశిక్ష

కలకత్తాలో సత్యాగ్రహ బులిటెనుల నమ్మినందుకు శ్రీయుత రామకృష్ణదేగారు అరెస్టుచేయబడి శాలముమాసముల శిక్ష విధింపబడిరి.

#### అ. భా. కా. సభ్యుల అరెస్టు

అఖిలభారత కాంగ్రెసు సంఘసభ్యులగు హాజీ సిరాజుల్ హుస్సేన్ హుస్సేను అసమల్లా సనాజీగారలు అరెస్టు చేయబడిరి.

#### స్త్రీలనిర్బంధము

వైశ్య యువతి విద్యాలయ స్థాపకురాలగు శ్రీమతి శేషమాంబగారిని మరి ఇరువురు స్త్రీలను తెనాలిలో పోలీసువారు అరెస్టుచేసిరని తెలియుచున్నది.

#### ఆర్డినెంసుల భారతదేశము

##### రాజప్రతినిధిగారి దూరదృష్టి

##### మరొక ఆర్డినెంసు ప్రకటింపబడెను

పత్రికొపెట్టును అమలులో తెగానే పలువురు జనులు నిరసనగా ఆ మూలమున పిక్టెటింగులు మూలమున ప్రభుత్వముపట్ల అ. ంగత్పట్టిని పుట్టించు విషయముల ప్రకటించుచున్నారు కావున ఇకమీదట అట్టివి ప్రకటించ వీలులేదు. అట్టివానియందు శిక్షావిధానము ప్రవేశించి శిక్షకు పాత్రులగుదురని రాజప్రతినిధి ఇర్విను ప్రభువుగారు మరొక ఆర్డినెంసును (శాసనము) ప్రకటించిరి.

##### సర్దారు పటేలుగారు

కాశ్మీరులో ... సర్దారు వల్లభాయిపటేలుగారు ... స్వేచ్ఛనందును వారికి ఖునము త్యాగ ... చేయుమానెను

## నేటి వరకు ప్రకటింపబడిన ఆర్డినెంసుల సంఖ్య

1. బెంగాలు ఆర్డినెంసు
2. మిలిటరీపుకుంట కేసు ఆర్డినెంసు
3. షోలాపూరు మార్షల్‌లా ఆర్డినెంసు
4. విక్రయనిరోధక ఆర్డినెంసు
5. అక్రమప్రోత్సాహ ఆర్డినెంసు
6. ముద్రణాలయ ఆర్డినెంసు
7. అక్రమ కరపత్ర ఆర్డినెంసు

#### బాబురాజేంద్రప్రసాదుగారు

సర్దారువల్లభాయిపటేలుగారు ప్రభుత్వమువారిచే నిర్బంధింపబడినచో బాబురాజేంద్రప్రసాదుగారు జాతీయ మహాసభాధ్యక్షులుగా వుందురని తెలియుచున్నది.

#### మోతీలాలుగారి అరెస్టు

పండిత మోతీలాలుగారు అరెస్టుచేయబడినవార్త తెలియగానే భారతదేశమందంతటను హర్తాళము చేయబడెను.

#### షోలాపూరులో మార్షల్‌లా తొలగింపబడెను

షోలాపూరు పట్టణములలోనున్న మార్షల్‌లా ప్రభుత్వమువారిచే తొలగింప బడెను.

#### జైలుననేగు ... లేక హాస్యాస్పదమా?

##### సంధిలేలలోని వార్త

రవాణాదేవి యను నొక మాసములమ్మ ప్రభుత్వము వారిచే జారిచేయబడిన విక్రయనిరోధ శాసనము నుల్లంఘించినందున అరెస్టు చేయబడి కలకత్తా న్యాయస్థానమునకు తీసికొని యేగుటకు లేచెను. అప్పుడామెనుబిలిచి ఇట్లు పలికెను. నిన్ను కారాగారమున కంపుటకు కారాగా ఉసుదుకొనుడు ఇకముందు వ్యాయమూర్తి అమెను ఏ మీదట ప్రభుత్వశాసనముల నుల్లంఘనవని ప్రమాణము చేయుమని తెలుప అమె అందుకు సమ్మతించలేదు. కావున అమెకు అపరాధమును విధించబడెను.

#### జాతీయమహా సభాధ్యక్షులు

సర్దారువల్లభాయిగారు ఆదివారమునాడు అహ్మదాబాదు చేరుదురని వార్తలు తెలుపుచున్నవి.

#### "బంగవాణి పత్రిక"

"లిబర్టీ" మరియు బంగవాణి పత్రికలు తిరిగి ప్రకటింపబడుచున్నవి.

#### రైలుపట్టాలపై బాంబు

బిహారునందలి కలకత్తా మెయిలుబండి పట్టాలక్రింద ఎవరో ఒక బాంబు పెట్టిరి. రైలునిర్వహ సమయమున బాంబు విరిగెను. ఎవరికిని అపాయము కలుగలేదు.

#### లాహోరు

##### మేజిస్ట్రేటు గారి ఉత్తరవు

లాహోరు కాంగ్రెసు కమిటీ వారిచే న్యాయ్-కీలో జమ కట్టబడిన ధనము వారినుండి వసూలు మేజిస్ట్రేటుగారు ఉత్తరవు చేసిరి.

## పత్రలేఖకులకు సూచన

పత్రికాలయము కుపుసాస్తులు, వ్యాసములు మున్నగునవి పంపువారు పేరపంప వలయును. కర్తవ్య విషయములు మేనేజరు పేర పంప వలయును కాని వ్యక్తుల పేర పంపరాదని మనవి.

వ్యవస్థాపకుడు

గోల్కొండ పత్రిక
ప్రమోదూత సం॥ ఆషాఢ శు॥ ౧౦
శనివారము

## హైకోర్టు వకీళ్లకు క్రొత్త గౌరవము

—o o...o—

ప్రభుత్వమువారు చేసియున్న యొక నియమమును అనుసరించి నాలుగు హైకోర్టు న్యాయాధీశులు హైకోర్టులో పనిచేయు వకీళ్లలో కొందరికి, వారు తమవారే ఐయున్నారని ముఖ్య మేమన గాని మొదటి నాలుగు గాని వేరొక హైకోర్టు వకీలుకు పనిచేయుటకై అప్పగించు అధికారము ను ప్రసాదించ నిచ్చును. ఈ నియమము బ్రిటిష్ సుమారు ౧౦ సంవత్సరములకు పూర్వము పడేయే వకీళ్ల కిట్టి యధికారము నియ్యవలయు ననుండియో వారి పట్టిక యొకటి సిద్ధపరచి ప్రకటించి యుండిరి. పది సంవత్సరముల గడచిన పిదప కాలోలు, ఇటీవల అట్టి యధికారము లు గల వకీళ్ల క్రొత్త పట్టిక యొకటి హైకోర్టు లోని నోటీసు బోర్డు పైన వంచబడినది. దీని లో నాల్గు క్రొత్త పేళ్లు కలవు. అనగా, హై కోర్టు న్యాయాధీశులు నలుగురు క్రొత్త వకీళ్లను నూతనాధికారముతో గౌరవించిరని యర్థ మగుచున్నది.

ఈ నలుగురు వకీళ్లు:— [౧] దివాన్ బహద్దరు ఆరవముదు అయ్యంగారు ఎం. బి. ఇ. (౨) శ్రీయుత కాశీనాథరావు వైద్య ఎం. ఏ. ఎల్ ఎల్. బి. (౩) శ్రీయుత ఎం. లక్ష్మీ నరసయ్యగారు (౪) మౌల్వీ సిరాజుల్ హసన్ సా॥ అట్టి గౌరవమును పొందిన మహాశయుల లో అందు ముఖ్యముగా, ఆంధ్రులగు శ్రీయుత ఎం లక్ష్మీనరసయ్య గారిని మే మభినందించు చున్నాము.

అయినను, ఇట్టి గౌరవము నిచ్చుటలో హైకోర్టు వారు తత్వము ననుసరించిరో మాకు దు సాధ్యముగా నున్నది. ఎక్కువ కాలమునుండి పని చేయుచుండుట ప్రధానముగా దలచిరా? ఎక్కువ సంఖ్యల మొకద్దమాలలో వాదించు చుండుట యందేమును ముఖ్యముగా భావించిరా? విశ్వవిద్యాలయము యొక్క డిగ్రీని పొంది యుండుట అవసరమగు లక్షణముగా దృష్టియం దుంచుకొనిరా? వీనిలో నేది దృష్టిలో నుంచిరో తెలిసికొన జాలము. వీనిలో నేది ప్రధాన మన్నను ఇట్టివా రెందరో కలరు! ప్రత్యేకముగ నలుగురికే ఈ గౌరవ మొసగుటయు, ఇట్టి దుర్గ్యహేతుకల ఇతరులను వదలుటయు కొంత విచిత్రముగా కనుపడుచున్నది!! దరఖాస్తు పెట్టు కొనిన యొకరి విషయములో గూడ, ఫలాని వారు దరఖాస్తు పెట్టుకొనినందున వారి పేరు ఫలాని పట్టికలో చేర్చబడినదని కూడ నోటీసు బోర్డుపైన కొన్ని దినములక్రింద ప్రకటింప బడెనని యొక ప్రసిద్ధ న్యాయవాదివలన మాకు తెలసినది. అట్లయినచో, పై చెప్పిన తత్వములు — దరఖాస్తు పెట్టుకొనుటయే ప్రధాన విషయముగా తెలుపబడునేమో! ఇదియే ముఖ్య విషయముగా భావింపబడి యుండినచో, హైకోర్టు వారు ముందుగానే దరఖాస్తులు పెట్టుకొనుడని వకీళ్లు కోరినచో ఇట్టి గౌరవమును పొందికోరిన వారు దరఖాస్తులు పెట్టుకొని యుందురు లేదా మేమిట్టి వకీళ్ల పట్టికను సిద్ధము చేయనున్నాము దానిలో ఇట్టి వారి పేళ్లు చేర్పగియున్నవి అని యైన ముందుగా ప్రకటించుట న్యాయముగా నుండెను. అట్లెన్నడును జరిగియుండ లేదని తెలియు చున్నది. ఈ కారణముల వలన పట్టికలో చేర దగిన వారికెందరికో అవకాశము తప్పిపోయినది. పట్టికకు సిద్ధపడు విషయమునను తోసివారిని దాని లో చేర్పు విషయమును హైకోర్టువారికి సంపూర్ణ మగు నధికారము కలదు. దానిని మేము కాదనుటలేదు. కాని అట్టి యధికారమునైనను ఏదో యొక తత్వముపై ఏదో ఒక న్యాయపద్ధతిపై నా ధారపడి ఉపయోగించుట ఉత్తమముగా నుండును. ఈ విషయము, ఉదారస్వభావులగు న్యాయ మూర్తులు ముఖ్యముగా ప్రధాన న్యాయమూర్తి గారు పునరాలోచన సల్పుదురని నమ్ముచున్నాము.

### ఉపాధ్యాయుల మహాసభ

జూలై ౨, ౩ తేదులందు సికిందరాబాదు భవనమున నవాబు అక్బరు యారుజంగు గారి యధ్యక్షత క్రింద ఉపాధ్యాయుల మహాసభ నాల్గవ సమావేశము జయప్రదముగా జరిగిన వార్త వేరుచో ప్రకటింపబడినది. ఇందు పలువిధములగు విద్యావిషయక విషయములు చర్చించబడుటయేగాక కొన్ని ముఖ్య తీర్మానములు కూడ ఆమోదింపబడెనని తెలియుచున్నది. ఈడు ముదిరినవారికి, నిరక్షరాస్యులగువారికి ప్రత్యేక పాఠశాలనొక దానిని రాజధాని నగరమున నెలకొల్ప వలెనని ఉపపాదింపబడిన తీర్మానము ముఖ్యమైనదని మేమనుకొను చున్నాము. పలనమాగినవారలు విద్యనేర్చి కొంత ధన మార్జించుశక్తిగలవారే కాక తెలివి గలవారై మెలంగుదురు ఇట్టులే ఈడుముదిరినవారు కూడ నీపాఠశాల నుండి లాభము పొందగలరు. కాని నూటికి మూగ్గురు విద్యవచ్చినవారు కల నీరాజ్యమున నిర్బంధ ప్రాథమిక విద్య అవసరమని పలునీ సభవారు గమనింపలేదో తెలియకున్నది. ఇప్పటికైనను విద్యాశాఖ వారు ఈ విషయమై గమనించి త్వరలో నిర్బంధ ప్రారంభ విద్యనుసూచితేగిన చర్యతీసికొందురుగాక యని తెలుపుచున్నాము.

## జపాను దేశపు పత్రికలు

జపానుదేశమునందు పత్రికాప్రచారము విరివిగా గలదను విషయమును తెలుపుట చాలకష్టము. అచటియొక్క ప్రధానపత్రికల ప్రచారము ఇంతయనియంగ నిరూపించుటకవకాశము కలదు. ఇందు—కలరాజకీయసాంఘిక వైదిక కార్యములు గంభీరముగ చర్చింపబడును. ఈయొక్క సంవత్సరాదాయము ... పొందుగలదని ఆమెరికా దేశీయుల ఆనుమానమును స్పష్టపరచుచున్నది.

అమెరికా దేశీయుల అనుమానము ... జపానుదేశము (Japan) అమెరికాదేశములోని యొక చిన్న సంస్థానమగు కాలిఫోర్నియా (California) కన్న చిన్నదగుటయేగాక దీనికి సాధారణముగ మిలియనులనుటచే ... మిలియనులకన్న నెక్కువగా గలరు. అట్టి చిన్నదేశమునందలి దినపత్రికల ప్రచారము అమెరికా (America) దేశమునందలి దినపత్రికల ప్రచారముకన్న నెక్కువనే గలదని ... చేరకు ఇంతియుగాక జపానులో ౧౧౦౦౦ దినపత్రికలు ... మాసపత్రికలు మాసపత్రికలు (Magazines) ప్రచురింపబడుచున్నవి. ఈపత్రికల ప్రచారము ... కగలదు.

ఈ పత్రికలు విరివిగా ప్రచారమొందుటకు కారణము పత్రికలే అచటనందలి ప్రముఖతమమును విద్యాసంస్థ లగు చున్నది. జపానులో ప్రతిదినము ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మాధ్యమిక పాఠశాలయందు ప్రవేశించుచున్నారు. ఈదేశమున నలుపదివేలపైగల సంఖ్యగల ప్రాథమిక మాధ్యమిక పాఠశాలలు కలవు. ఈ పాఠశాలలలోని విద్యాభ్యాసము నొందు విద్యార్థుల (Students) సంఖ్య ఒకకోటి యైదులక్షలకన్న మించుచున్నది.

ఇపానీయుల గ్రంథపఠనము చెప్పదగినది. ... సంవత్సరమున ... వేదాంత నాట్య గ్రంథముల జపానులోని నేర్పరు పండితులచే (Professors) వ్రాయబడి ముద్రించబడెను. ఇవియేగాక విదేశములనుండియు (ఇంగ్లాండు, ఫ్రాన్సు, జర్మనీ) ఇంపు గ్రంథములు, గ్రంథాలు ... వెకగల గ్రంథములు, వ్రిక్రయము ... గ్రంథ విక్రేతలు గ్రంథ ప్రకటనకారము ద్రవ్యమును విరివిగా వెచ్చించుచు ఇతరవ్యాపారులు ఈవిషయమున వీరితో పోటి సలుపజాలరు.

జపానుదేశ పత్రికల ప్రచారము ఒకకోటికన్న నెక్కువగా గలదు. టోకియో బసాకాలో [Osaka] ప్రకటించు వెలువడు పత్రికల ప్రచారమే సుమారు పదిలక్షల వరకు గలదు. ఇందు రెండు గొప్ప పత్రికలు ఒసాకా మానిషి (Osak manishi) యను పేరుగలవారి పోషకత్వమున వెలువడును. ఒకదానిపేరు ఒసా మానిషి ఇది ప్రతిరోజు పదమూడులక్షల చందాదారులకు పోవును. రెండవది టోక్యో నిచిసిసి దీని కింతమించు ఏడుమిలియనుల చందాదారులు గలరు. వీనితో సమాన ప్రఖ్యాతి కలిగిన మరిరెండు పత్రికలు ఒసాకా అసాహి కంపెనీవారి యాజమాన్యమున ప్రకటింపబడుచున్నవి. వీటిప్రతులు మించుమించు రెండు లక్షలమ్ముడగును.

పాశ్చాత్యదేశవార్తాపత్రికలలో ప్రపంచములోని అతిపెద్ద పోటీపన్నునవి లండను నగరములోని డెయిలీమెయిల్ (Daily Mail) పారిసుపట్టణములోని రెండుపత్రికలు ... వలన పత్రికలు వేరేమియు దృష్టిముగా చెప్పనగును. పైరెండు జపానుదేశపత్రికలతో సరిపోయి పోటీపలుపజాలదని మనము నిశ్చయింప నమ్మును. జపానుదేశమునందు ఆంగ్లేయవార్తాపత్రికలును వెలువడును వీటి ప్రచారమును చెప్పదగినదే కలదు.

పైపత్రికా ప్రచారము గమనించి ఒక్కమారు హిందూదేశము వైపుదృష్టిమరల్చినచో ఎంతేని తారతమ్యము గన్పించును. మద్రాసునగరమునందున్న మన పత్రికలు అన్నియు చేరుటకు ఎన్నిపత్రికలమ్ముడుపోవునో చెప్ప వీలులేదు. వీలైన ఇటీవల ... పత్రికాప్రచారము ... సాధ్యమగునా ... వని దీనితో పొటు ... అధికముగా చేయునని తెలియుచున్నది.

" సత్యం "

### మహాత్ముని ప్రభుత్వము వారు సవిరించిన సూచనలు

ప్రభుత్వమువారి ఉద్దేశ్యములను సూర్చి మంత్రివర్గము పక్షమున మహాత్మా గాంధి గారిని సమ్మోహింపజేదరను చున్నార్ను. వారు చాలక్ల ప్రకటనమును తొమ్మిదవ తేదీనిదే పైదరని తెలియుచున్నది

## స్థానిక వార్తలు

### సిమ్లా ప్రయాణము

నేటి సాయంకాలము ఎక్స్‌ప్రెసు బండియందు నవాబు మెహిదీయారుజంగు బహద్దురు, నవాబు సర్ అమీను జంగు బహద్దురు, సర్ రిచ్చర్డు కెన్నెడి ప్రెంచి నవాబు హైదర్ నవాజుజంగు బహద్దురుగారలు కొండు కేబినెట్ సమావేశమును గూర్చి ఆలోచించుటకై సిమ్లా వెడలెదరు.

### రాజా ప్రతాపగిర్జిగారు

హైదరాబాదు సంపద్ ప్రముఖులలో ముఖ్యులగు రాజా ప్రతాపగిర్జి నరసింగ్జిగారు బొంబాయి కాంగ్రెసు వైద్యాలయమునకు తమ మేడాలు బండిని కొసగి ఉదార స్వభావమును వెల్లడించిరని తెలియుచున్నది.

### హైదరీ కన్యగారు

మన ఆర్థికశాఖా మంత్రులగు నవాబు సర్ హైదర్ నవాజుజంగుగారి పుత్రికారత్నమగు మిస్ హైదరీగారు బొంబాయి కాంగ్రెసు వైద్యాలయమున నొక వలంటీరుగా పనిచేయుచున్నారని "స్టార్" పత్రిక వ్రాయుచున్నది.

### హైదరాబాదు ఉపాధ్యాయుల మహాసభ

హైదరాబాదులోని సుప్రసిద్ధ భవనములలో నొక్కటగు సిటీ కాలేజ భవనమున స్థానిక ఉపాధ్యాయుల వార్షిక మహాసభ సమావేశము నవాబు ఆలీ యార్జంగు గారి యాధ్యక్ష్యమున జయప్రదముగా జరిగెను.

గురువారము నాడుదయము ౯ గంటలకు ఉపాధ్యాయులందరు విచ్చేసిరి. ఇంతలో సభాధ్యక్షులను విచ్చిరి. మౌలానా బహారులీ గారు స్వాగత సన్మానము గావించిన పిమ్మట నాటి సభాధ్యక్షులు తమస్థానము నలంకరించిరి. తమ్ము అధ్యక్షులుగ ఎన్నుకొనినందులకు సభవారికి కృతజ్ఞతాభివందనములర్పించిరి. తరువాత షరీఫు మహమ్మదుగారు గత సంవత్సర రిపోర్టు చదివిరి. వీరి అనంతరము డాక్టరు లతీఫుగారు ఆరోగ్య విషయములగూర్చి గంభీరోపన్యాసము గావించిరి. ఇంతటితో సభ ముగిసి తిరిగి పగలు రెండు గంటల కారంభింపబడెను. చరిత్ర భూగోళము ఆను విషయములపై ఉపన్యాసములు జరిగెను. దీనితో నాటిసభ ముగిసెను.

### రెండవ దినచర్య

రెండవదినము తిరిగి మహాసభ సమావేశమయ్యెను. ఇందు బీదలౌ విద్యార్థులకు నొక పాఠశాల స్థాపింపవలెనను తీర్మానము ఆమోదింపబడెను. కొన్ని ఉపన్యాసములు విద్యావిషయములపై జరిగిన పిదప సభ అపుడే రెండు గంటలకు ప్రారంభింపబడెను. గతసంవత్సర తీర్మానముల తిరిగి ఒక్కమారు చదివి సభామోదము బడసిన తరువాత అధ్యక్షులకు, సభాసదులకు కృతజ్ఞతాభివందనము లర్పింపబడెను. ఇంతటితో సమావేశపు కార్యము పరిసమాప్తికి వచ్చెను.

### వేణుగోపాల రెడ్డి దొరవారు

(మా. విలేఖరి)

పైదొరవారు హైదరాబాదు జిల్లా పోలీసుశాఖ నుండి సంగారెడ్డి తాలూకాకు సర్కిల్‌గా మార్చబడియున్నారు. సుమారు రెండుమాసములనుండి వారిక్కడ పనిచేయుచున్నారు. మొన్న గురువారము సాయంకాలము వారు సంగారెడ్డి నుండి హైదరాబాదుకు విచ్చేసియున్నారు. బహుశః వారు శమపై అధికారి సెలవుపొంది పోయి యుండవచ్చును.

### శ్రీ సీతారామరావుగారు

(శ్రీకృష్ణదేవరాయాంధ్ర) భాషానిలయమునకు కార్యదర్శిగానుండిన శ్రీయుత ఇల్లిందల సీతారామరావుగారు ఇతర కార్యభారములచేత తమ కార్యదర్శిపదవికి రాజీనామా యొసగినందువలన సహాయకార్యదర్శియగు శ్రీయుత ఆదిరాజు వీరభద్రరావుగారు తాత్కాలిక కార్యదర్శిగా నియమింపబడిరని తెలియుచున్నది.

### శ్రీజీవరత్నాజ్ఞాన ప్రచారకమండలి
### హైద్రాబాద్

౩౧ అమర్దాద్ ౧౩౪౫ ఫ [౬ జూలై ౧౯౩౬] ఆదివారమునాడు సాయంత్రము ౬ గంటలవేళ్ల కిందాస్వామి తోట సమీపమందున్న దేవీదీనాబాగులో హకీమమస్తాన్ సాహెబు (అనంతపురము జిల్లా హిందూపూర్ వాస్తవ్యులు) గారు ఆంధ్రభాషలో మహాధర్మములను విషయమును గూర్చి ఉపన్యసించెదరు.

శ్రీజీవరత్నజ్ఞాన ప్రచారక భజనమండలివారిచే భజన సాయం కూడ యుండును. అందరును దయచేయ ప్రార్థన.

గాల్జీ మెహతా.
గౌరవకార్యదర్శి

## శ్రీ వామననాయకుగారి విరాళములు

స్థానికులలో ముఖ్యులగు శ్రీ ధర్మాత్మ వామన నాయకుగారిచే యొసగబడిన ౧౨౫౦౦ రూపాయిలను ఈ క్రింది విధముగా ప్రజాహిత సంస్థలకు పంపిణీ చేయవలెనని తద్విషయమై నియమింపబడిన కమిటీవారు తీర్మానించిరి.

| | |
|---|---|
| ౧ వివేకవర్ధని పాఠశాల | ౨౦౦౦ |
| ౨ వివేకవర్ధని వ్యాయామశాల | ౫౦౦ |
| ౩ ఆనాథ విద్యార్థి గృహము | ౧౦౦౦ |
| ౪ హైదరాబాదు వ్యాయామ ప్రచారక మండలి ఉ ద్రాఘని | ౧౦౦౦ |
| ౫ ఆది హిందూ లీగు | ౮౦౦ |
| ౬ పబ్లిక్ పాఠశాలలు | ౫౦౦ |



శ్రీ వామననాయకు గారు
రాష్ట్రములో ప్రజాహిత సంస్థలకు అమూల్య విరాళముల నొసంగిరి

| | |
|---|---|
| ౭ "నిజాం విజయ పత్రిక" | ౨౦౦ |
| ౮ ఆంధ్రజనకేంద్ర సంఘము | ౩౦౦ |
| ౯ హైదరాబాదు విక్టోరియా ఆస్పత్రి | ౩౦౦ |
| ౧౦ సనాతన ధర్మ సంస్థ | ౩౦౦ |
| ౧౧ బ్రాహ్మ పాఠశాల హిప్పర్గ | ౨౫౦ |
| ౧౨ కర్నాటక పాఠశాల | ౨౫౦ |
| ౧౩ కర్నాటక గ్రంథాలయము | ౫౦ |
| ౧౪ సరస్వతీ భవనము (ఔరంగాబాదు) | ౨౦౦ |
| ౧౫ నూతన విద్యాలయము [గుల్బర్గా] | ౨౦౦ |
| ౧౬ కృష్ణదేవరాయల నిలయము | ౨౦౦ |
| ౧౭ హిందూ అనాథాలయము | ౨౦౦ |
| ౧౮ దక్కన్ సారస్వత సంఘము | ౨౦౦ |
| ౧౯ మెథడిస్టుస్కూలు | ౨౦౦ |
| ౨౦ శారదా మందిరము [ఔరంగాబాదు] | ౧౫౦ |
| ౨౧ పరోపకారిణి పాఠశాల [సికింద్రాబాదు] | ౧౫౦ |
| ౨౨ మార్వాడి నవయువక స్కూలు | ౧౫౦ |
| ౨౩ మహారాష్ట్ర గ్రంథ సంగ్రహాలయము | ౫౧౦ |
| ౨౪ బలవంత వాచనాలయము | ౨౦౦ |
| ౨౫ హిందీ గ్రంథాలయము | ౫౦ |
| ౨౬ ఆర్యసమాజము | ౧౦౦ |
| ౨౭ హై. ఆదర్శ పాఠశాల | ౧౦౦ |
| ౨౮ ఉచిత గ్రంథాలయము [రెసిడెన్సి] | ౧౦౦ |
| ౨౯ అగ్రవాలు మహోదీపదళము | ౧౦౦ |
| ౩౦ నాంపల్లి వ్యాయామశాల | ౧౦౦ |
| ౩౧ పర్షని పాఠ్యనిమిత్త నిలయము | ౧౦౦ |
| ౩౨ షాలిబండ వ్యాయామశాల | ౭౦ |
| ౩౩ ఆంధ్రసంపర్క విద్యాలయము | ౫౦ |
| ౩౪ హైదరాబాదు బాలిక పాఠశాల | ౨౦౦ |
| ౩౫ హిందూ ... | ౧౦౦౦ |
| మొత్తం | ౧౨, ౫౦౦ |

### రఘ్వగారు

మాల్గుజారి శాఖా సహాయ కార్యదర్శులగు మిస్టర్ సి రఘ్వగారు ప్రేమంగా కెంబడి లండను పోయియున్నారు. వీరికి ౧౨౦౦ రూపాయల వేతనము ప్రతిమాసము లభించును.

### మంగళిం చెట్టిగారు

ఒక విలేఖరి ఇట్లు వ్రాయుచున్నారు:—

నిన్నటిదినము బొంబాయి నుండి వచ్చిన ఆర్యసమాజ ఉపదేశకులగు పండిత మంగళిసెట్టిగారు తమ వెంబడి పుస్తకాలు, తోటాలు తెచ్చినందులకు నాంపల్లి స్టేషనుయొద్ద పోలీసువారిచే అరెస్టు చేయబడియుండిరి. వారిని జామీను పెట్టుకొని వదలిరని తెలియుచున్నది.

### మెట్రికులేషను పరీక్ష

రాబోవు సంవత్సరమునుండి ఉస్మానియా విద్యార్థుల కొరకై ఉస్మానియా మెట్రిక్యులేషన్ పరీక్షలు వారి స్వంతభాషలో జరుగవలెయునని తత్సంబంధకులు ప్రకటించుచున్నారు.

### భూకంపము

మొన్నటి రాత్రి కలకత్తాలో నొక భూకంపము కలిగెను. దీనివలన హైకోర్టు భవనముపై శిఖరము విరిగెను. న్యాయమూర్తులు భయపడి స్థానమంతయు విడిచి వెలుపలకు వచ్చిరి. పలువురికి గాయములుకూడ తగిలినవి. కాని ప్రాణాపాయము మాత్రము కలుగలేదు.

## నేడు చేరిన వార్తలు

### ౯. కేశవరావుగారికి శిక్ష

గన్నవరంతాలూకా ఉప్పులూరునుండి గుంటూరు తాలూకా గొట్టిపాడు వెళ్లవలయునని కాంగ్రెసు భద్రదు ధరించి గుంటూరులో ౧౯–౬–౩౬ ఉదయము ప్లాట్‌ఫారముపైన నిలచియుండగా పోలీసువారు వచ్చి అరెస్టు చేసిరి. గుంటూరు మేజిస్ట్రేటుగారు విచారించి ఉప్పు చట్టముక్రింద ౨౨–౬–౩౬ తేదిన ఆరుమాసముల కఠిన శిక్ష విధించిరి. ఏకైలునకు పంపినది తెలియదు.

(ఒక విలేఖరి)

### శ్రీమతి మీరా దేవిగారు

శ్రీమతి మీరాదేవియను మహాత్మాగాంధిగారి శిష్యురాలు కన్య శబర్మతి ఆశ్రమమునందు అరెస్టుచేయబడిరని గుజరాతి పత్రికలవలన తెలియుచున్నది.

బ్రిటిషు హిందూస్థానమున వెలువడిన నేటి వార్తాపత్రికలు కొన్ని హైదరాబాదులో కలవని తెలియుచున్నది. మన ప్రభుత్వమువారు వాటిని అక్రమ పత్రికలుగా ప్రకటించుచున్నారు. వీనిని యెవరైనను కలిగియుండిన ౧౯౩౬ చట్టముక్రింద వీరికి న్యాయస్థానమునుండి శిక్ష విధింపబడును.

### లాహోరు

... మంత్రులు అరెస్టుచేయ వెళ్లెను

నిజామాబాద్ నుండి వెడలిన సత్యాగ్రహి మార్గమధ్యమున ౩ నెలల కఠినశిక్ష, ౬మాసముల వరకు చెరసాల విధింపబడెను.

# ఆంధ్రదేశ వార్తలు

## ఆంధ్రదేశమున సత్యాగ్రహసమరము.

౧౪౪ సె॥ ఆంధ్రరాష్ట్రమంతటను కలదు

ప్రజలం దుత్సాహము పెరుగుచున్నది

### నెల్లూరు

శ్రీయుత ముత్తరాజు గోపాలరావుగారను సత్యాగ్రహి 144 సెక్షను నుల్లంఘించినందులకై అరెస్టు చేయబడిరి.

### కాకినాడ

కాకినాడలో సత్యాగ్రహులు 144 సెక్షను నుల్లంఘించినందువలన పోలీసువారిచే లాఠీలతో మోదబడిరి. ఇందు పలువురికి తీవ్రగాయములు తగిలినవి. కొందరు అస్వస్థులై యున్నారు.

### తాడేపల్లిగూడెం

అరెస్టు చేయబడిన తనతోడి వలంటీరులను చూడబోవుచుండిన సుబ్బారాజను నొక వలంటీరు కూడ పోలీసువారిచే నరెస్టు చేయబడెను.

### గోదావరి జిల్లా

శ్రీ బులుసు సాంబమూర్తిగారి భార్యయగు భద్రమ్మగారు తూర్పుగోదావరి జిల్లాలోని స్త్రీలను సత్యాగ్రహము నవలంబించుటకై ప్రోత్సహించుచున్నట్లుల తెలియుచున్నది. శ్రీమతి పెద్దాడ కామేశ్వరమ్మగారును నిచ్చట నున్నారు.

### గుంటూరు

### శివశంకర శాస్త్రిగారికి శిక్ష

సాహితీసమితి సంస్థాపకులగు శ్రీ తల్లావఝుల శివశంకర శాస్త్రిగారికిని, డాక్టరు ఎం. ఎస్. చలపతిరావుగారికిని చెరియొక సంవత్సరము శిక్షయును అయినూరు రూపాయిల జుర్మానాయును చెల్లించకపోయినచో మం అదనపు కఠినశిక్ష ననుభవింపవలయును.

### చీరాల

శ్రీయుత వై రంగనాయకులుగారు ౧౪౪ సెక్షను క్రింద అరెస్టు చేయబడి ఆరునెలలకఠినశిక్ష విధింపబడిరని తెలియుచున్నది.

### సి ఆర్. రెడ్డిగారు

రాజకీయములందు పాల్గొనకోరినవారైన శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారు ఆంధ్రవిశ్వవిద్యాలయపు వైసు ఛాన్సలరుపదవికి రాజీనామా నొసంగిరని విలిగిరియుండి. హిందూపత్రిక విశేషరి తంతివార్తనంపుచున్నాడు.

### విచారణ సంఘము

### ఇదియు అక్రమసంఘమే

రాజమహేంద్రవరమున పోలీసువారలుచేసిన అత్యాచారములనుగూర్చి స్థానికన్యాయవాదులు ఒక అనధికార విచారణసంఘము నేర్పాటుచేసిరి. దీనిని ప్రభుత్వము వారు అక్రమసంఘమని నిర్ధారణ చేసిరి.

### బెజవాడ

### సంపూర్ణహర్తాలు


భారత జాతీయ మహాసభాధ్యక్షులు ప్రభుత్వమువారిచే నిర్బంధింపబడిరని తెలియగానె బెజవాడ పట్టణములోని వర్తకులు తమంతట తామే దుకాణముల మూసివేసిరి. ఇతర అన్ని బజారులలోని షాపులు హర్తాళ్ సలుపుచూడ మూయబడెను.


### ఏలూరు

ఏలూరు సత్యాగ్రహశిబిరమును పోలీసువారు ముట్టడించి ౧౦ గురువలంటీరులను అరెస్టు చేసిరి. వీరికి ౯ నెలల కఠినశిక్ష విధింపబడెను.

### కావలి

కావలియందు కొందరు సత్యాగ్రహములో పాల్గొనుచుండగా అరెస్టు చేయబడిరి. వీరికేసు విచారణయందున్నది















## గోలకొండ పత్రిక

తూర్పు బజారు హైదరాబాదు దక్కన్.

సంవత్సరము చందా

| | |
|---|---|
| | రు. ౩—౦—౦ |
| అర్ధ ,, ,, | ౧—౧౨—౦ |
| విడి పత్రిక | ౦—౧—౬ |


Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy